(సీరియల్ కథ)

# మృగతృష్ణ

రచన :
శ్రీ రాధేయ.

(గతసంచిక తరువాయి)

అమ్మో అయితే చాలా పెద్ద దానివయ్యావన్నమాట, అంటూ చెల్లిని సాంతంగా పరిశీలించాడు. అవును నిజమే : క్రిందటి సంవత్సరం పరిణితో గంతులేసే పిల్ల చక్కగా చీరకట్టి వుంది. చూస్తుండగానే ఎంతగా ఎదిగిపోయింది. మనిషితో పాటు మనసు గూడా ఎదిగిన చెల్లిని చూచి ఎంతో మురిసిపోయాడు సారథి.

ఏమిటిరా, మొదలైందా ఇక నుంచీ మీ అల్లరి అంటూ పైట చెంగుతో చేతులు తుడుచుకుంటూ పెరట్లనుండి వచ్చించి జానకమ్మ.

చూడమ్మా అన్నయ్య ఏమంటున్నాడో? మరి చూడమ్మా చెల్లమ్మా...అంటూ చెరొక వైపు ఫిర్యాదు చేసారు చిన్నప్పుడల్లాగా.

వారిద్దరి ముచ్చట్లూ వింటూ నవ్వుకుంది జానకమ్మ. నా బాబూ! ఎన్నాళ్ళకు నీతో ఈ ఇంటికి కళ వచ్చిందిరా? నువ్వు లేకపోతే ఇల్లెంతగా బోసిపోయిందో...పద...పద ఎప్పుడనగా ఎంగిలి పడ్డావో పోయి స్నానంచేసిరా అంటూ ఆజ్ఞాపనచేసి వంటింట్లోకి వెళ్ళిపోయింది జానకమ్మ.

అన్నయ్యా, నాకేం తెచ్చావు? అంది శాంతి. సూట్‌కేస్ వైపు చూస్తూ, నీకా...నాకేం తీసుకురాలేదు పో...అన్నాడు కోపాన్ని నటిస్తూ. తేలేదా...అవును లే...ఎందుకు తెస్తావు? నేనంటే నీకు ప్రేమ వుంటేగా...అంది బుంగమూతితో వెనక్కి తిరిగిపోతూ, ఏయ్ కొంచెం ఆగు...మరీ అంత కోపమైతే ఎలాగా? అంటూ అడ్డునిలిచాడు. నేను ఆగను పో అంది.

నేను నీకొక కానుక తెచ్చాను ఏమైవుంటుందో తెలుసుకో చూద్దాం! నాకేం వద్దు పో నేను నీతో అసలు మాట్లాడను. నా తల్లివి కదూ! ఏదీ ఒక్కసారి కళ్ళు మూసుకో అంటూ బ్రతిమాలి కళ్ళుమూయించాడు.

పాకెట్‌లో భద్రంగా దాచిన ముత్యాల సరాన్ని కంఠాన అలంకరించాడు సారథి. కళ్ళు తెరచి చూసిన శాంతికళ్ళు సంతోషంతో తళుక్కున మెరిసింది.

నాకు తెలుసన్నయ్యా! నాకేదైనా తప్పక తెస్తావని అని అంది. పిచ్చితల్లీ నీవు తప్ప నాకెవరున్నారమ్మా ఇంకా, అన్నాడు ఆప్యాయంగా చెల్లెలి తల నిమురుతూ. నిజంగా నీలాంటి అన్నయ్యను పొందినందుకు నాకెంతో సంతోషంగా వుందన్నయ్యా అంది శాంతి, అలాగా అయితే నీలాంటి చెల్లికూడా అందరికీ లభిస్తుందా? పో అన్నయ్యా నీవెప్పుడు ఇంతే మాటకు మాట అంటూ సిగ్గుతో పారిపోయింది. పిచ్చిపిల్ల అనుకున్నాడు మనసులో. ఇంకా స్నానం చేయ్యకుండా అలాగే మాట్లాడుతున్నారా అంటూ కేకవేసింది జానకమ్మ, ఆ...వస్తున్నానమ్మా అంటూ పెరటివైపు నడిచాడు సారథి.

♦ ♦ ♦

అమ్మా! నీవు అనుకున్నదేమో సాధించావు, భోంచేసిన తరువాత ప్రసంగాన్ని ఎలా మొదలు

పెట్టాలో ఆలోచిస్తూ అన్నాడు.

ఏమిటిరా? అంది కొడుకువైఖరి అర్థంకాక.

అదేనమ్మా! నాకుచదువు వద్దంటున్నా పట్టుపట్టి రాత్రింబవళ్ళు కష్టం చేసి నన్ను చదివించావు. నీ ఆశయం నన్ను బి. ఎ. చదివించిందమ్మా. ఈ రోజుల్లో ఉద్యోగాలు దొరకడం ఎంత గగనమో నీకు తెలుసమ్మా. ఎం. ఎ. ఫస్ట్ క్లాస్ లో పాసైనవారే వీధులు కొలుస్తున్నారు. బి. ఏ. వాణ్ణి సంగతీ అంతేనమ్మా!

పిచ్చి తండ్రి! ఎందుకలా బాధపడతావు, ఇంత కష్టపడి చదివి పాసైన నీకు ఉద్యోగం రాకుంటె ఇంకెవరికి వస్తుందిరా? అయినా ఇక్కడ మట్టి పిసుక్కుని మురుగున పడివుంటె నీ తెలివితేటలు ఏం కావాలిరా? అంది తన కొడుకుకు తప్పక ఉద్యోగం వస్తుందన్న గాఢ నమ్మకంతో.

నువ్వెంత పిచ్చిదానివమ్మ! ఈ రోజుల్లో ఉద్యోగం రావటానికి తెలివి తేటలు ఫస్ట్ క్లాస్ కాదమ్మా! పాసైతే ఆ ఉద్యోగాలు వచ్చే మీ పాతకాలపు కాలాలు కాదమ్మా ఇవి. డబ్బు! డబ్బువుంటె దాని అబ్బలాంటి ఉద్యోగమైనా మనల్ని వరిస్తుందమ్మా. అది లేనప్పుడు ఎన్ని డిగ్రీలున్నా దాని ముందు దిగువిడుపే నమ్మా.

అయితే మన దగ్గిర డబ్బు ఎక్కడ వుందిరా బాబు ఇంకా అప్పులు మాత్రం వున్నాయి, అంది కొడుకు తన ఉద్యోగం గురించి నిరాశగా చెబుతూంటె జానకమ్మ మరింత దిగులైంది.

ఆదేనమ్మా నా దిగులు కూడా...అది లేనిది ఏ పనీ జరగదు ఇప్పట్లో. డబ్బిచ్చి మనలను ఆదుకొనే వారెవరు? ఉన్న ఆ కాస్త భూమి అప్పులకే చాలదు ఇంకెలా గడపాలలో అర్థం కావటం లేదు, అంటున్న తల్లి కనుకళ్లో మెరుస్తున్న కన్నీటిని చూసి మరింత బాధ పడ్డాడు సారథి.

అలా బాధ పడకమ్మా కూలిపని చేసుకుని అయినా మిమ్మల్ని పోశిస్తాను. ఇన్నాళ్ళూ మీ కష్టంతో చదివిన నేను ఇంకా మీరు





మీకు తెలుసా? మీరు ధరించియున్నది.

IS No. 4954

సి. టెక్స్

బనియన్లని?

లేనిచో, నేడే "సి. టెక్స్" బనియన్లను
కొని ధరించండి.

అవి:- చక్కని అల్లిక - సరైన కొలత,
దీర్ఘకాల మన్నిక, ధరించితె హాయి నిచ్చును.

: తయారించువారు :

Grams: CEETEX Phone: 21290

**CHOWDAMBIKAI KNITTING CO.,**

KAMARAJ ROAD :: TIRUPUR-638 604

ఎల్లప్పుడూ......
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.

ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం 84, విశాఖపట్నం-4.

కష్టపడుతూంటె చూడలేను అన్నాడు తల్లి కన్నీరు తుడుస్తూ. పిచ్చి తండ్రి వద్దు నాయనా అలాంటి మాటలనకు, గంపెడాశలతో నిన్ను చదివించింది ఇంటిదగ్గరవుండి పనిచేయటానికి కాదు. నువ్వు ఏదో ఒక ఉద్యోగంలో స్థిరపడి శాంతికి మంచి సంబంధం చూసి నేనుండగనే దానికి ఆ మూడు ముళ్ళూ వేసి తర్వాత నువ్వు ఓ ఇంటి వాడవైతే చూడాలని ఆశలు పెంచుకున్న నన్ను నిరాశ పర్చకు బాబూ...అంది మౌనంగా రోదిస్తూ.

కేవలం ఆశలు పెర్చుకుంటేనే చాలా అమ్మా! అది నెరవేరకపోతే నిరాశపడవలసి వస్తుందని తెలుసుకోలేవా! కానీ నీ ఆశ నెరవేర్చటానికి నేను నా కాయశక్తులూ ప్రయత్నిస్తాను. రేపటినుండి ఉద్యోగాలకై అప్లై చేస్తూ వుంటానమ్మా...అన్నాడు ఓ స్థిర నిశ్చయానికొచ్చి.

మాట్లాడుతూంటె రాత్రి చాలా గడిచిపోయింది. చెల్లెలు తమ మాటలు వింటున్నాదేమోనని చూచింది, కదలకుండా నిద్రబోతున్న చెల్లిని చూసి వినలేదని నిర్ధారణ చేసుకున్నారు.

అంతే బాబూ! నాకు కావలిసింది. నీ కోసం ఎంత కష్టాన్నయినా సంతోషంగా భరిస్తాను. ఆపైన అంతా సుఖమేగా నాకు.

ఎంతటి చల్లని హృదయమమ్మా నీది... అనుకున్నాడు తల్లికి మనసులోనే కృతజ్ఞతలు సమర్పిస్తూ...పిచ్చితండ్రి నీ కోసమే నేను బ్రతుకుతున్నాను, పద చాలా ప్రొద్దు పోతోంది పడుకో బాబూ, నేను గిన్నెలు సర్ది వస్తాను. అంది...కాస్త అలాగే నమ్మా అంటు పడక వైపు నడిచాడు.

గదిలోకి వచ్చి పడుకోబోయిన సారధికి "అన్నయ్యా" అన్న పిలుపుకు ఉలిక్కిపడ్డాడు. కొంపదీసి శాంతి కాదు కదా, అనుకున్నాడు.

అన్నయ్యా. ఇంకొంచెం గట్టిగా వినపడే సరికి శాంతేనని నిర్ధారణ చేసుకున్నాడు. తమ మాటలన్నీ వినలేదు కదా! అనుకుని సందేహపడ్డాడు సారధి.

ఆ...ఏమిటి శాంతీ! ఇంకా మేలుకొనే వున్నావా? ఆరోగ్యం చెడిపోదూ, పోయి పడుకోమ్మా అన్నాడు మందలిస్తూ! తమ కష్టాలు ఆ అమ్మాయికి తెల్సి ఆ లేత మనసుకు కష్టం కలిగించకూడదు అనుకున్నాడు సారధి.

అదేం వీల్లేదు అన్నయ్యా, నీకు లేని అనారోగ్యం నాకు వస్తుందా? అని ఎదురు ప్రశ్న వేసింది. ఎందుకమ్మా విసిగిస్తావు, పోయి పడుకో నా మాట విను అంటు మందలించాడు.

అవునులే! నేనంటె నీకు ప్రేమ వుంటేగా... అంది పరుపు నాపుకుంటూ. అలా అనకమ్మ శాంతీ! నీవు నా ప్రాణానివి నీవు ఏడుస్తే నేను భరించను భరించ లేను, ఓదార్చుతూ తల నిమిరాడు.

(సశేషం)